## క్లుప్తంగా

### వైభవంగా గంధం వేడుకలు



ముస్తాబైన మహబూబ్ సుభాహనీ దర్గా

ఉరవకొండ: స్థానిక కామన్నకట్ట వద్ద వెలసిన మహబూబ్ సుభాహనీ జెండా, ఉరుసు ఉత్సవాల్లో భాగంగా స్వామి గంధం వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. స్వామి కట్ట వద్ద ప్రత్యేక ప్రార్థనల అనంతరం స్వామి గంధాన్ని పట్టణంలో ఊరేగించారు. భక్తులు గంధాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి జెండా ఊరేగింపు నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

### నేడు ప్రభుత్వ విప్, ఎంపీ పర్యటన

బొమ్మనహాళ్: మండలంలోని దేవగిరి గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి, ఎంపీ తలారి రంగయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి చైర్‌పర్సన్ కాపు భారతి, జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ పర్యటిస్తున్నట్లు సర్పంచ్ రాధిక ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు దేవగిరిలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ సెంటర్‌ను వారు ప్రారంభిస్తారన్నారు. అలాగే దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

### చోళసముద్రంలో పశు వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సుధాకర్

కూడేరు: పశువుల ఆరోగ్యాన్ని కాపాడాలన్నదే వాటర్ షెడ్ ధ్యేయమని ఆ సంస్థ టెక్నికల్ ఆఫీసర్ రమేష్ బాబు అన్నారు. మండలంలోని చోళసముద్రంలో గురువారం ప్రధాన మంత్రి కృషి సంచాయీ యోజన పథకం కింద వాటర్ షెడ్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వాహణాధికారి(డీఎల్‌డీఏ ఈఓ) డాక్టర్ సుధాకర్ పశువులను పరీక్షించి వైద్య సేవలు అందించారు. అనంతరం వాటర్ షెడ్ అధికారులు పశువుల ఎదుగుదల, పాల దిగుబడి పెంపు కోసం మినరల్ మిక్చర్, మందులను పాడిరైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాటర్‌షెడ్ చైర్మన్ పెన్నోబులేసు, పశు వైద్యులు సుధాకర్ శ్వేత, గోపాల మిత్రలు, పాల్గొన్నారు.

### గాయపడిన మహిళ మృతి



మృతురాలు సరస్వతి

బెళుగుప్ప: మండలంలోని నరసాపురం వద్ద జాతీయ రహదారి పక్కనే గాయాలతో పడి ఉన్న మహిళ సరస్వతి(50) కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. ఎస్ఐ రామకృష్ణయ్య తెలిపిన వివరాల మేరకు.. బుధవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో నరసాపురం గేటు వద్ద రోడ్డు పక్కన పడి ఉన్న మహిళను 108 వాహనంలో కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మహిళ మృతిచెందింది. కాగా తెలంగాణకు చెందిన ఆమె 15 సంవత్సరాలుగా రాయదుర్గం ప్రభుత్వాస్పత్రి వద్ద, ఇతర ప్రాంతాల్లో యాచిస్తూ జీవనం గడిపేది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

### కళాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం



నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు

కూడేరు: రాష్ట్ర ప్రభుత్వం పౌరాణిక నాటకాలు, కళాకారులను ప్రోత్సహిస్తోందని భగవాన్ సత్యసాయి బాబా నాటకోత్సవ సమితి అధ్యక్షుడు మైకేల్ బాబు అన్నారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అరవకూరు గ్రామంలో ఆణిముత్యాలు నాటక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పౌరాణిక నాటకాలకు ప్రజల నుంచి స్పందన కరువైందన్నారు.దీంతో కళాకారుల పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. కళాకారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాటకాలు, కళాకారులను ప్రోత్సహిస్తున్నారన్నారు. కాగా ఆణిముత్యాల ప్రదర్శన గ్రామస్తులను ఆకట్టుకుంది.

# పేదల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి
- 'జగనన్న ఆర్యోగ సురక్ష'కు స్పందన



కణేకల్లులో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్‌ను అందిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

కణేకల్లు: పేదల ఆరోగ్య పరిరక్షణే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. కణేకల్లు-2 గ్రామ సచివాలయంలో గురువారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' హెల్త్ క్యాంపును విప్ ప్రారంభించారు. అంతకు ముందు సర్పంచు నిర్మల అధ్యక్షతన ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'జగనన్న ఆరోగ్య సురక్ష'తో ప్రజల ముందుకే వైద్యసేవలు తీసుకొచ్చారన్నారు. శస్త్రచికిత్సలు అవసరమైతే ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయిస్తారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 175 రకాల మందులను పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇస్తోందన్నారు.

**మంచి చేస్తున్న జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం**

ఓ బిడ్డలా.... ఓ తమ్ముడు, అన్నలా, పిల్లలకు మేనమామలా... ప్రతి ఒక్కరినీ ఒక్కో పథకం ద్వారా ఆదుకుంటున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకుందామని విప్ కాపు అన్నారు. రైతులు, అక్కా చెల్లెమ్మలు, వృద్ధులు, పిల్లలతో పాటు ప్రతి ఒక్కరూ సంక్షేమంగా ఉండాలని నిరంతరం ఆయన ఆలోచిస్తున్నారన్నారు. 2014లో 610కి పైగా హామీలిచ్చి అన్నివర్గాల ప్రజలను మోసం చేసిన చంద్రబాబు అండ్ కో 2024 ఎన్నికల్లో మరో ఛాన్స్ ఇవ్వమని అలవిగాని హామీలిస్తారని, వారి మాటలను నమ్మొద్దన్నారు. టీడీపీ నేతలు పక్కా దగాకోరులు... మోసగాళ్లని కాపు మండిపడ్డారు. మంచి చేసే జగనన్నకు అండగా నిలవండి... మోసం చేసే టీడీపీ నేతలకు బుద్ధి చెప్పండని కాపు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, ఎంపీపీ సంధ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, వైస్ సర్పంచు నబీసా, జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ పెద్దదేవర మాబుపీరా, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, మండల జేసీఏ కన్వీనర్ హనుమంతరావు, నాయకులు కెనిగుంట రామిరెడ్డి, పుల్లంపల్లి పెద్దిరెడ్డి, సొల్లాపురం భాస్కర్‌రెడ్డి, బ్రహ్మసముద్రం వెంకటేశ్వర్‌రెడ్డి, ఈఓఆర్‌డీ గూడెన్న, కణేకల్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. కాగా మండలంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం ముగిసింది. స్పెషలిస్ట్ డాక్టర్లు, ఐ స్పెషలిస్ట్‌లు, సివిల్ సర్జన్ డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది 2,963 మందికి వైద్యసేవలందించగా... ఇందులో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 169 మందికి శస్త్ర చికిత్స కోసం రెఫర్ చేశారు.

రాయదుర్గంటౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా నిరుపేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతున్నట్లు వైస్ చైర్మన్ శ్రీనివాస యాదవ్, 26వ వార్డు కౌన్సిలర్ ఫక్రుద్దీన్, 26వ వార్డు ఇన్‌చార్జ్ గోనబావి నిజాముద్దీన్ అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ అభ్యుదయ స్కూల్‌లో 10వ సచివాలయం పరిధిలోని 26,27 వార్డు ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. దాదాపు 511 మంది వైద్య సేవలు పొందారు. మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, కౌన్సిలర్లు ఫక్రుద్దీన్, డిష్ గోవిందు, పెద్ద వన్నూరుస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొలిమిఆనంద్, పవన్‌కుమార్, వైద్యులు జ్యోతి, మనోజ్‌కుమార్, అజహర్‌ఖాన్‌తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: మండలంలోని చెన్నంపల్లిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్లు ఆసియా,ప్రసన్నకుమార్,ప్రవీణ్‌కుమార్ 405 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే దృష్టిలోపం ఉన్న వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బీమేష్, ఎంపీటీసీ శివమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు నరేంద్ర, లింగమయ్య, సాయి, మల్లారెడ్డి, ఓబుళప్ప పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు శ్రీరామ రక్ష అని ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వేపులపర్తిలో సర్పంచ్ రంగప్ప అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీడీఓ దాసానాయక్, తహసీల్దార్ బాలకిషన్, వైద్యాధికారి రాజేష్ కుమార్, మండల రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ బుసప్ప, పంచాయతీ కార్యదర్శి సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

### అసాంఘిక కార్యకలాపాలపై నిఘా



స్టేషన్‌ను తనిఖీ చేసిన గుంతకల్లు డీఎస్పీ నరసింగరావు

వజ్రకరూరు: అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు గుంతకల్లు డీఎస్పీ నరసింగరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను గుంతకల్లు డీఎస్పీ నరసింగరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులతోపాటు గదులు, లాకప్‌లు, ఆవరణను పరిశీలించారు. పాత కేసుల్లో పురోగతి సాధించాలని, అసాంఘిక కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని, స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. డీఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరుగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఉరవకొండ సీఐ ప్రవీణ్‌కుమార్, వజ్రకరూరు పోలీసులు పాల్గొన్నారు.

### 29 నుంచి గ్రామసభలు

బొమ్మనహాళ్: మండలంలో ఈనెల 29 నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఏఓ సాయికుమార్ గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో మండలంలో 28,767 ఎకరాలు సాగైందన్నారు. 8,826 మంది రైతులు పంట నమోదు చేయించుకున్నారన్నారు. జాబితాను ఆయా రైతు భరోసా కేంద్రాల్లో ఈ నెల 29న పొందుపరుస్తామన్నారు. రైతులు జాబితానూ చూసుకోవాలని ఏఓ తెలిపారు. గ్రామ సభలో మార్పులకు అవకాశం ఉంటుందన్నారు.

# పార్టీని మరింత బలోపేతం చేద్దాం



పూలకుంటలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



హాజరైన గ్రామసచివాలయ కన్వీనర్లు, గృహసారథులు

గుమ్మఘట్ట: 'పార్టీని మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ క్రియాశీలకంగా వ్యవహరించాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి 'అని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని పూలకుంట గ్రామం రాధాకృష్ణాశ్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గౌని కాంతారెడ్డి అధ్యక్షతన ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి అనే కార్యక్రమంపై గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ వలంటీర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విప్ మాట్లాడుతూ అట్టడగు పేద ,బలహీన వర్గాల భవిష్యత్తు కోసం జగన్ కావాలంటే వచ్చే ఎన్నికల్లో ఐకమత్యంగా కృషి చేయాలన్నారు. భవిష్యత్తులో పేదలకు సంక్షేమ పథకాలు నిర్విరామంగా అందాలంటే జగన్‌నాయకత్వం అవసరమన్నారు. 90 శాతం హామీలు అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు.

**చంద్రబాబుకు అవినీతిలో ఆస్కార్ అవార్డు ఇవ్వాలి**

రాష్ట్రాన్ని దివాలా తీయించి, ఖజానాను ఖాళీ చేసి ప్రజాధనాన్ని అడ్డదారిలో దుర్వినియోగం చేసిన చంద్రబాబుకు ఆస్కార్ అవార్డు ఇవ్వాలని ప్రభుత్వ విప్ విరుచుకుపడ్డారు. అవినీతి, అక్రమాలు చేయడంలో చంద్రబాబును మించిన మరొక దొంగ ఉండరని ఆయన ఎద్దేవా చేశారు. అందిన కాడికి దోచుకుని నిరుపేదలకు కుచ్చుటోపి పెట్టడం టీడీపీ నాయకుల నైజమన్నారు. కరోనా విపత్కర సమయంలో ప్రజాసేవను విస్మరించి కాలవ శ్రీనివాసులు అనంతపురానికి పారిపోయి దాక్కున్నాడని దుయ్యబట్టారు. ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో చర్చకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. కార్యక్రమంలో ఎంపీపీ భవాని, జెడ్పీటీసీ పీఎస్ మహేష్, కాంట్రాక్టర్ ఆర్టీ లక్ష్మీ కాంతారెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, సచివాలయాల మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### చెట్లు నరికితే చర్యలు

కుందుర్పి: అటవీ ప్రాంతాల్లో పచ్చని చెట్లు నరికితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జంబుగుంపల అటవీశాఖ బీట్ ఆఫీసర్ పరమేశ్వరప్ప హెచ్చరించారు. అటవీ ప్రాంత పరిధిలోని ప్రజలు, పశువులు, గొర్రెల కాపరులకు గురువారం అడవుల పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కర్ణాటక సరిహద్దుల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు గుర్తించామని, నిందితులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎంపీపీ కమలమ్మ, సర్పంచ్ గంగాధర తదితరులు పాల్గొన్నారు.

### సొసైటీ మాజీ డైరెక్టర్ మృతి



సదానంద (ఫైల్)

విడపనకల్లు: మండలంలోని పాల్తూరు గ్రామానికి చెందిన రైతు సంఘం సొసైటీ డైరెక్టర్ సింగాడి సదానంద (75) అనారోగ్యంతో మృతి చెందారు. గతంలో 7వ వార్డు మెంబెర్‌గా రెండు సార్లు, విడపనకల్లు రైతు సొసైటీ బ్యాంకు డైరెక్టర్‌గా ఆయన పనిచేశారు. మృతదేహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు నివాళులర్పించారు.

### అన్న ప్రసాదం పంపిణీ

విడపనకల్లు: మండలంలోని కరకముక్కల లో గురువారం జై కిసాన్ ఫౌండేషన్ నిర్వాహకుడు నాగమల్లి ఓబులేష్ ఆధ్వర్యంలో «రైతు దేవుళ్లకు అన్న ప్రసాదం» అనే కార్యక్రమం చేపట్టారు. పంట పొలాల్లో పనిస్తున్న రైతులకు ఉచిత భోజన సేవ ఎస్ఐ తిప్పయ్య ప్రారంభించారు.

# జగన్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం





మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, హాజరైన వజ్రకరూరు, విడపనకల్లు మండలాల ముఖ్యనాయకులు

ఉరవకొండ: నవంబరు 1 నుంచి డిసెంబరు 10 వరకూ వైఎస్సార్‌సీపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో వజ్రకరూరు, విడపనకల్లు మండలాల పార్టీ ముఖ్యనేతలతో నవంబర్ 1 నుంచి ప్రారంభం అయ్యే ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వం ఏపీ వై నీడ్స్ జగన్ అనే కార్యక్రమం ఎలా చేపట్టాలో వివరించారు. గడప గడపలో ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించి, వారి ఆశీర్వాదం పొందాలన్నారు. కులమతాలు, రాజకీయాలకు అతీతంగా సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన పథకాలు, తద్వారా లబ్ధిపొందిన వారితో కలిసి అభిప్రాయం తీసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వం దళిత, గిరిజన, బీసీలకు ఏవిధంగా అండగా నిలిచిందో వివరించాలన్నారు. జగనన్న పాలనలో ఏవిధంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించారో వివరించాలన్నారు. 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో విడపనకల్లు, వజ్రకరూరు మండలాల అధ్యక్షులు సోమశేఖర్‌రెడ్డి, బసన్న, విడపనకల్లు జెడ్పీటీసీ హనమంతు, మండల నాయకులు గడేకల్లు భీమిరెడ్డి, కమలపాడు వెంకటరెడ్డి, వజ్రకరూరు జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, చాబాల నారాయణప్ప, సామానాయక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఈ-క్రాప్ జాబితా సరిచూసుకోవాలి



రాకెట్ల ఆర్‌బీకెలో పంట నమోదు జాబితాను రైతులతో కలిసి పరిశీలిస్తున్న ఏఓ శుభకర్



రైతు భరోసా కేంద్రాల్లో అతికించిన ఈ- పంట నమోదు జాబితా

ఉరవకొండ: 2023 పంట నమోదు జాబితాను ఆయా ఆర్‌బీకేల్లో ప్రదర్శించామని, రైతులు సరిచూసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శుభకర్ తెలిపారు. గురువారం ఖరీఫ్ 2023 సోషల్ ఆడిట్ తనిఖీల్లో భాగంగా మండలంలోని ఆమిద్యాల, మోపిడి, రాకెట్ల గ్రామాల్లో ఏఓ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ 2023 పంట నమోదు జాబితాను అన్నీ ఆర్‌బీకెల్లో ప్రదర్శించామని, జాబితాపై అభ్యంతరాలు ఉన్న రైతులు ఈ నెల 30లోగా తెలపాలన్నారు. నవంబర్ 1వ తేదీ పూర్తి స్థాయి పంట నమోదు జాబితాను ఆర్‌బీకేల్లో ప్రదర్శిస్తామన్నారు.

రాయదుర్గం రూరల్: 2023 ఖరీఫ్ లో సాగు చేసిన పంటలపై నమోదు చేసిన ఈ క్రాప్ జాబితాను మండలంలోని ఆయా రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శనకు ఉంచినట్లు మండల వ్యవసాయాధికారి మహేంద్ర తెలిపారు. గురువారం పల్లేపల్లి, మల్లాపురం , మెచ్చిరి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో గ్రామసభలు నిర్వహించామన్నారు. రైతులకు సందేహాలు ఉంటే 30వ తేదీలోగా ఆయా రైతు భరోసా కేంద్రాల్లో పిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో వీఆర్ఓ కిరణ్, పంచాయతీ కార్యదర్శి హేమంత్ రాజు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సత్యవతి, రైతులు పాల్గొన్నారు.

### నేడు అండేపల్లికి మంత్రి రాక

కంబదూరు: రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ శుక్రవారం కంబదూరు మండలంలోని అండేపల్లి గ్రామానికి రానున్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్, ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నట్లు మంత్రి కార్యాలయ ప్రతినిధులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలన్నారు.

### దర్గాను సందర్శించిన విప్ దంపతులు

కణేకల్లు: మహబుసుబానీ గ్యార్వీ సందర్భంగా స్థానిక దివానేపీరా దర్గాలో గురువారం నిర్వహించిన ఫాతేహాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి హాజరయ్యారు. మహబుసుబానీ గ్యార్వీ మాసం పురస్కరించుకుని దర్గాలో ఆధ్యాత్మిక పుస్తక పఠనాలు, ఫాతేహాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాపు దంపతులు గౌసే సందానీ బాబాను, ఆయన కుమారుడు సయ్యద్ నుమాన్‌సాహెబ్‌ను కలిశారు. ఆ తర్వాత దర్గాలో ప్రత్యేకంగా ఫాతేహాలు జరిపించారు. కార్యక్రమంలో కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టి.కేశవరెడ్డి, మండల జేసీఏ కన్వీనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడండి



అనంతపురంలోని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే విశ్వ



ఉరవకొండలోని 11వ వార్డులో నీటి ట్యాంకును ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: రానున్న వేసవిలో ఉరవకొండ నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఉరవకొండ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి సూచించారు. గురువారం అనంతపురంలోని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ కార్యాలయంలో ఆ శాఖ అధికారులతో మాజీ ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఉరవకొండ పట్టణంలో తాగునీటి సమస్యపై చర్చించారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారుల దృష్టికి మాజీ ఎమ్మెల్యే తీసుకెళ్లారు. ప్రధానంగా నవంబర్ 10న హెచ్చెల్సీకి నీరు నిలిచిపోతున్న నేపథ్యంలో నింబగల్లు, విడపనకల్లు, కొనకొండ్ల సమ్మర్ స్టోరేజీ ట్యాంకును యుద్ధప్రతిపదిన నింపాలని కోరారు. అవసరమైతే అదనపు మోటార్లు బిగించి పంపింగ్ చేపట్టాలన్నారు. అలాగే బెల్లనగడ్డం నుంచి విడపనకల్లు మండలం హావళిగి, పాల్తూరు తదితర ఆరు గ్రామాలకు తాగునీరు తీసుకెళ్లేదుకు చేపట్టిన పైప్‌లైన్ పనులను వెంటనే చేపట్టాలన్నారు. ఉదిరిపికొండ నుంచి ఉరవకొండకు పైప్‌లైన్ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. జలజీవన్ మిషన్ పనులను వచ్చే డిసెంబర్‌లోగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ హసాన్‌బాషా, డీఈ అంజుమన్ సథ్రీన్, ఐదు మండలాల జేఈలు, నాయకులు వీరన్న, బసవరాజు, మెయిన్‌టెన్స్ కాంట్రాక్టర్లు మహానందరెడ్డి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**11వ వార్డులో నూతన ట్యాంకు ప్రారంభోత్సవం**

స్థానిక అరబిక్ హైస్కూల్ వెనుక వైపు ఉన్న 11వ వార్డులో నూతన ఫిస్టన్ ట్యాంకును సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, వార్డు సభ్యురాలు గుత్తి బానుబేగంతో కలిసి మాజీ ఎమ్మెల్యే విశ్వ గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఫిస్టన్ ట్యాంకులు ఏర్పాటు చేసి పట్టణంలో నీటి సమస్యను లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమ్మ, వైఎస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, వార్డు సభ్యులు శర్మాస్, ఓబుళమ్మ, వశికేరి మల్లి, తాజు ఈఓ గౌస్‌సాహెబ్, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్, పీఏసీఎస్ చైర్మన్ షేక్షావలి, మైనార్టీ నాయకులు అన్వర్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆముదంలో యాజమాన్య పద్ధతులు పాటించాలి



ఆముదాన్ని ఆశించిన దాసరి పురుగు. (ఇన్‌సెట్‌లో) డాక్టర్ సి.రాధాకుమారి

కళ్యాణదుర్గం: ఆముదంలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని కేవీకే కో ఆర్డినేటర్ డాక్టర్ సి. రాధాకుమారి అన్నారు. కేవీకేలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. నూనె గింజలలో ఆముదం ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ఆముదంలో అధిక దిగుబడులు పొందడానికి సమగ్ర సస్యరక్షణ పద్ధతులు తప్పనిసరిగా చేపట్టాలన్నారు. ఆముదంలో అధికంగా నామాల పురుగు లేదా దాసరి పురుగు అక్టోబర్ నెలల్లో అధికంగా ఉండి ఆకులను రంధ్రాలుగా తిని పంటకు నష్టాన్ని కలుగజేస్తుందన్నారు. ఈ పురుగు నివారించడానికి ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా నొవల్యూరాల్ 1.మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని కీటక విభాగపు శాస్త్రవేత్త డాక్టర్ ఈ.శిరీష తెలిపారు. అలాగే పొలంలో ఎకరాకు 10 పక్షి స్థావరాలను ఏర్పరుచుకోవాలన్నారు. పంట కోసిన తర్వాత పొలంలోని చెత్తను ఏరి కాల్చివేస్తే పురుగు కోశస్థ దశను నివారించవచ్చన్నారు.

### కర్ణాటక మద్యం పట్టివేత



పట్టుబడిన మద్యం ప్యాకెట్లను చూపుతున్న సీఐ

రాయదుర్గం: కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం రవాణా చేస్తూ రాయదుర్గం మండలం కొంతనపల్లికి చెందిన ఎర్రిస్వామి, అశ్వర్థనారాయణ పట్టుబడ్డారని సెబ్ సీఐ జయనాథ్‌రెడ్డి తెలిపారు. వారి నుంచి 120 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ షఫీ, సోమశేఖర్, సిబ్బంది ప్రతాప్, తిమ్మన్న, జ్యోతి, అనిల్ పాల్గొన్నారు.

### ఆటో డెబిట్ విధానంతో ప్రయోజనం

వజ్రకరూరు: రుణాల చెల్లింపుల్లో అవకతవకలు జరుగకుండా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తున్న ఆటో డెబిట్ విధానంతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని వైకేపీ ఏరియా కోఆర్డినేటర్ రవీంద్రబాబు, స్త్రీనిధి ఏజీఎం హనుమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డెబిట్ విధానం, పీఎం ఏబీవై, జగనన్న తోడు, స్త్రీ నిధి, ఉన్నతి, సీఐఎఫ్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఏసీఎం గుణశ్యాం, మేనేజర్ హర్షవర్ధన్, సీసీలు, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

### రైతులు, కూలీలను ఆదుకోవాలి

రాయదుర్గం రూరల్: వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు, కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధి కార్మిక సంఘం అధ్యక్షుడు నాగరాజు, సీపీఐ పట్టణ కార్యదర్శి గురుస్వామి, రైతు సంఘం టౌన్ అధ్యక్షుడు నరసింహులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు గురువారం మండలంలోని 74 ఉడేగోళం సచివాలయంలో పంచాయితీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని , బ్యాంకు రుణాలు రద్దు చేయాలని, పశువులకు మేత, నీరు ఉచితంగా అందించాలని, వలసలను నివారించి, ఉపాధి పనులు కల్పించాలని కోరారు.